మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com    epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 37 | 20 శుక్రవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## ఎప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

### సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఇసి ఆదేశం




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి

**హైదరాబాద్,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**



మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమనిపించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. దిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

### దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

### 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు

**హైదరాబాద్,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

### తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం

### 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి 19నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

### సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన

### తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి

### కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ

### మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు





12

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

### ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు

### ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**

కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా-ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే



తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు.

## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

- ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి
- ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**



ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారం లోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు.



## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్దిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ది చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చు కుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు.

మిగతా 12లో

## రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

## జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ; ప్రత్యేక కమీషనర్ సి.హెచ్. ప్రియాంక

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో

ఫిబ్రవరి 19.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ +ూ.మీూ.నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన వారికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార & ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ప్రత్యేక పోర్టల్ అజూతీ.వశ్రీఖఅస్త్రుఖు.ప్ర్రశీజ.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుంది. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, దరఖాస్తుదారులు కార్యాలయ వేళల్లో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు) 9154170881 నంబర్‌లో మీడియా రిలేషన్స్ వింగ్‌ను సంప్రదించవచ్చు. అని కమీషనర్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. మొదటిపేజీ తరువాయి

### ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 ( నేషనలిస్ట్ వాయిస్ )

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 18.


కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహామేధావి ఖగోళ శాస్త్రవేత్త కోపర్నికస్ ను ఆదర్శంగా తీసుకోవాలి.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

–జనవిజ్ఞాన వేదిక ఫౌండర్ మెంబర్ బి గంగయ్య. ఫిబ్రవరి నెలను సైన్స్ మాసంగా ప్రకటించిన జన విజ్ఞాన వేదిక శాస్త్రవేత్తల జయంతిని పురస్కరించుకొని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోట్కోర్ నందు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక ఫౌండర్ మెంబర్ భూక గంగయ్య మాట్లాడుతూ మనం ఈరోజు ఈ సకల సౌకర్యాలు అనుభవిస్తున్నామంటే అది శాస్త్రవేత్తల కృషి త్యాగాల ఫలితమే ఒకవేళ కోపర్నికస్ అనే శాస్త్రవేత్తని లేనట్లయితే ఈరోజు అంతరిక్షం జ్ఞానం అనేది ఇంకో 300 సంవత్సరాల వరకు మనకు ఆ్ఞనం వచ్చేది కాదు.మనకు సౌకర్యాలు అందేవి కావు. అంటే ఆయన కనుగొన్న ఖగోళ విజ్ఞానం వల్ల శాటిలైట్లు రాకెట్లు అంతరిక్ష పరిశోధన వల్ల ఈరోజు మనం ఈ సౌకర్యాలను అనుభవిస్తున్నామంటే దానికి అధ్యులు సూర్య కేంద్రక సిద్ధాంతం ఆవిష్కరత కోపర్నికస్. కావున విద్యార్థులు మీరందరూ ఖగోళ మేధావి అయిన కోపర్నికస్ను ఆదర్శంగా చేసుకొని ఉన్నత గా ఎదగాలని చెప్పి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరేందర్ జిల్లా అధ్యక్షులు దండ నాయక ఉమాకాంత్, చంద్రశేఖర్ సురేష్ పులకిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## భారత నావికా దళంలో అగ్నివీర్ ఉద్యోగాల దరఖాస్తులకు అవకాశం

### : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 19.

దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ – 2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. కావున అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే, నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు, అన్ని ధృవీకరణ, విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మహిళా అభ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే.. పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వెబ్‌సైట్ https://agnipath-payu.cdac.in ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## నేడు బాధ్యతలు స్వీకరించనున్న నగర మేయర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 19 :

నిజామాబాద్ నగర మేయర్ గా ఇటీవల ఎన్నికైన కూరగాయల ఉమారాణి ఈ నెల 20న (శుక్రవారం) ఉదయం 11.30 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విచ్చేయాలని కమిషనర్ కోరారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### : నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 19.

రోగులు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ అప్పల కావ్య, అప్పల గణేష్ అన్నారు. గురువారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో రూరల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరలకు స్థానికంగా ఉన్న వద్యులు సహకరించాలని కోరారు. వార్డ్ కౌన్సిలర్ సుమలత ఆధ్వర్యంలో ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఈ శిభిరం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాళన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు.



## చికిత్స కోసం రెండున్నర లక్షల ఎల్‌ఓసి అందజేత

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారము మండలంలోని కిసాన్ నగర్ వాసి మాగాని రాములు చికిత్స కోసం రెండున్నర లక్షల ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా రాములు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతిభావంతుడు కనిగిరి ఆదిత్యను అభినందించిన కలెక్టర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 19.

జిల్లాకు చెందిన సౌజన్య, రాకేశ్ దంపతుల కుమారుడు కనిగిరి ఆదిత్య కేవలం 19 నెలల వయసులోనే 50 మీటర్ల దూరాన్ని 36 సెకన్లలో పూర్తి చేసి అరుదైన ప్రతిభను చాటుకున్నాడు. ఈ అసాధారణ ప్రతిభకు గాను బాలుడు నోబుల్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల నుండి 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్నాడు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం తన ఛాంబర్‌లో బాలుడిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. శాలువాతో సన్మానించి, మెడల్స్, సర్టిఫికెట్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా బాలుడిని ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.అనంతరం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తన ఛాంబర్‌లో బాలుడికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి శ్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో శ్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, శ్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ ఉన్నారు.

## విద్యార్థులు సత్ ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి: ఎస్సై శైలేందర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ




విద్యార్థులు సత్ ప్రవర్తనతో ఉన్నత విద్యలో రాణించి, లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ఎస్సై కే శైలందర్ విద్యార్థులతో పేర్కొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని, సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవ్వాలని, తానూ వెనుకబడిన ప్రాంతం నుంచి కష్టపడి చదివి, ఎస్ఐగా బాధ్యతలు చేపట్టానన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకున్నప్పుడే గురువులకు అత్యంత ఆనందదాయకం అన్నారు. ఎస్సై శైలేందర్ ని శాలువాతో సత్కరించారు. విద్యార్థుల నృత్యాలు, ఆటలు, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, బోధన సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## దూసుకు వస్తున్న ఎఐ..

# అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించిన ప్రత్యేక అధికారిని

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో గురువారం మండల ప్రత్యేక అధికారి ఏ పద్మ, జెడ్పి ఉన్నత పాఠశాలను, జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను, కేజీబీ విద్యాలయాన్ని, భవిత కేంద్రాన్ని క్షేత్రస్థాయి సందర్శన చేశారు. అ పాఠశాలల మౌలిక వసతులు, భోజనంలో వారూ పాటిస్తున్న మేనును పరిశీలించారు. జడ్పీ ఉన్నత పాఠశాల నిర్మాణాన్ని సంపూర్తి చేయాలని, భవిత కేంద్రంలో పచ్చని వాతావరణం ఏర్పాటుకు అభివృద్ధి ప్రతిపాదనలు చేయాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఆదేశించారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ పాఠశాలలో పలు సమస్యలను గుర్తించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వంటగదిలో శుభ్రత చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అక్కడి వాతావరణం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసు, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ గంగామోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సూపరింటెండెంట్ రమణ, మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రిన్సిపల్ గారిగే భవాని పాల్గొన్నారు.







## సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం:కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 19 :**

విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో యంగ్ ఇన్నోవేటర్స్ ఇన్ యాక్షన్ పేరుతో గురువారం "ఆవిష్కార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, ఆరోగ్యకరమైన ఆహారం, సన్ డయల్, అంతరిక్ష పరిశోధన నమూనాలు తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఒక్కో ఎగ్జిబిట్ ను సందర్శిస్తూ, వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం తరగతి గది, పుస్తకాలకే పరిమితం కాకుండా అనేక అంశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్ లో పాల్గొని తమ ప్రతిభను చాటడం ఎంతో గొప్ప విషయమని, ఈ దిశగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని కొత్తకొత్త ప్రయోగాలు చేసేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆంథోని, లత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ గుడిహత్నూర్ :**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం చత్రపతి యువజన సంఘం అధ్యక్షుడు కేంద్రే సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం వద్ద నుండి ప్రత్యేక వాహనంలో శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని పుర విధుల గుండా శోభా యాత్ర నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద గల శివాజీ మహారాజ్ జెండా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ధ్వజస్తంభం పై జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ అన్ని కులాల వృత్తుల వారికి ఆత్మగౌరని అందించే లౌకిక వ్యవస్థతో పాటు హైందవ స్వరాజ్యం ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడిని అన్నారు. దౌర్జన్యం బానిసత్వం పారదోలెందుకు విదేశీయులపై దండయాత్ర చేసి స్వయం ప్రతిపత్తి గల రాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ మహారాష్ట్ర తో పాటు యావత్ భారతదేశానికి ప్రేరణగా నిలిచారని ఆయన కొనియాడారు. శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం ఆయన భావజాలాన్ని యువకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ లక్ష్మణ్, రైల్వే బోర్డు మెంబర్ గణేష్ పటేల్, ఉప సర్పంచ్ నిఖిల్ లాందాడే, వివిధ పార్టీల నాయకులు వామన్ గిత్తే, మాధవ్ పటేల్, సిద్ధార్థ ససానే, శైలేందర్ , చెట్ల మహేందర్, రాజేంద్రప్రసాద్, వార్డ్ మెంబర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేటర్ బిజెపిలో చేరిక



**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

హైదరాబాదులో గురువారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణ మున్సిపల్ 10వ డివిజన్ కార్పొరేటర్ సౌగాని కొమురయ్య యాదవ్ బిజెపిలో చేరారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 19 :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని గైనిక్ వార్డ్, ఎన్ఐసీయూ విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరును, పేషంట్ల కేస్ షీట్లను తనిఖీ చేశారు. ప్రతీ రోజు సగటున ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, మాతా శిశు మరణాలు ఏమైనా చోటుచేసుకున్నాయా, అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. జీజీహెచ్ లో అన్ని చోట్ల సీ.సీ కెమెరాలు నిరంతరంగా పని చేసేలా చూడాలన్నారు. మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని సైతం కలెక్టర్ సందర్శించి, సంబంధిత విభాగాల వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందించాలని, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. అత్యవసరం అయితేనే సి.సెక్షన్ లు చేయాలని, సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు డాక్టర్ ఎల్.రాములు, జలగం తిరుపతి రావు తదితరులు ఉన్నారు.



# లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

# కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 19 :**




తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను, గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

### కల్తీ జరిగిందని నాటి ఛైర్మన్లు సైతం అంగీకరించారు

### మండలిని తప్పు పట్టించిన వైసిపి సభ్యులు - మంత్రి అచ్చన్నాయుడు ఆగ్రహం

**అమరావతి,ఫిబ్రవరి 19(నేషనలిస్ట్ వాయిస్):**

వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ఈ మేరకు వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు. కిలో నెయ్యి 350 రూపాయలకు ఎక్కడ ఇచ్చారో వైసీపీ సభ్యులు చూపించాలని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. హెరిటేజ్ డైరీ.. ఉన్నత ప్రమాణాలకు పెట్టింది పేరన్నారు మంత్రి. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కుటుంబం సభ్యులకు అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం నుంచి హెరిటేజ్‌తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని పాలసీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి మీద చర్చకు అనుమతి ఇవ్వాలంటే, కల్తీ జరుగలేదని చెప్పిన వైసీపీ నాయకులు ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి ప్యాకెట్ అని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. నెయ్యి కల్తీ కాలేదని చెబుతున్న వైసీపీ మాటలన్నీ కల్తీ మాటలే అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

# వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినేలా కథనాలు

### సాక్షి మీడియాకు రఘురామరాజు లీగల్ నోటీసులు

**అమరావతి,ఫిబ్రవరి 19(నేషనలిస్ట్ వాయిస్):**

సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగా కథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. గురువారం ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు. నోటీసులను న్యాయవాది ఉమేశ్ చంద్ర జారీ చేశారు. తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో రఘురామ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పరిహారంగా రూ.కోటి చెల్లించాలని, ఆ మొత్తాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

# కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్లు

### రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి 19(నేషనలిస్ట్ వాయిస్):**



కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కువ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌లపైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారధి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడారు. కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఆడపిల్లలకు గొప్పగా విద్యనందిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం 79 శాతం ఉత్తీర్ణత ఉన్న స్కూళ్లు త్వరలో 90 శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని కస్తూరిబా బాలికా విద్యాలయాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంత వేతనం చెల్లిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉందని, ఈ అంశాలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి లోకేశ్. త్వరలోనే వాటిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అదనపు ఉపాధ్యాయులను శాంక్షన్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీని జాబ్ క్యాలెండర్ కింద విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. గతంలో క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు ఎమ్మెల్యే. దీనిపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమాధానం ఇస్తూ.. క్రైస్తవ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని అనుకుంటున్నానని... ఎందుకు ఐదేళ్ల పాటు ఆ క్రైస్తవ భవన్ పూర్తిచేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఆయన తనహయంలో నిధులు ఇవ్వలేదని అడిగారు. ఇప్పుడు కూటమి వచ్చింది కనుక త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం జరుగుతున్నందున జెరుసలేం యాత్రకు ఆస్కారం లేకుండా ఉందని మంత్రి ఎండీ ఫరూక్ పేర్కొన్నారు..

# అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి

### వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు

### రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి

### దోచుకో..పంచుకో..తినుకో

### ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు

**అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**



మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్దాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

# అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

### ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు

### మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు

### ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల

### ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం

### వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'

### జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి

### అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**



అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు.కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ÷ర్ అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరద్ధరణకు రూ.11 వేల కోట్లు,విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్,పూర్వోదయ స్కీం,రాయలసీమ హార్టికల్చర్ హబ్,అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,విద్యుత్ ఛార్జీల తగ్గింపు, వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లుఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్,ఒక్క ఓటు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు, కేవలం మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు, ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు,అమరావతికి రాజధానిగా చట్టబద్ధత,రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలక్షల కోట్ల సంక్షేమం,20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్, లక్షల కోట్ల అభివృద్ధి,పోర్టులు, ఎయిర్ పోర్టులు,ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు,గుంతల్లేని రోడ్లు వంటివన్నీ చేయగలిగామని వివరించారు. పయ్యావుల సమాధానం ఇస్తుండగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.



# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

### అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# పంజాగుట్ట చట్నీస్ మెట్ల వ్యవహారం

## హైడ్రా జోక్యంతో పరిష్కారం

హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

హైదరాబాద్‌లోని చట్నీస్ పంజాగుట్ట బ్రాంచ్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న వివాదానికి హైడ్రా అధికారులు తెరదించారు. చట్నీస్ హోటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మూసివేసిన మెట్ల మార్గాన్ని హైడ్రా అధికారులు గురువారం తెరిపించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యపై హైడ్రా తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. పంజాగుట్టలోని చట్నీస్ హోటల్ నిర్వాహకులు భవనంలోని పై అంతస్తులకు వెళ్లే మెట్ల మార్గాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి అడ్డంకులు సృష్టించారని బాధితులు ఆరోపించారు. ముఖ్యంగా కరోనా లాక్‌డౌన్ సమయం నుంచి పైఅంతస్తుల్లోని ఇతర యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకున్నారని తెలిపారు. గత పదేళ్లుగా భవనంలోని ఇతర యజమానులు తమ వ్యాపారాలకు, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. అయితే ఈ సమస్యపై బాధితులు ఇటీవల హైడ్రా అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా బృందం ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వెంటనే ఆ మెట్ల మార్గాన్ని తెరిపించారు. హైడ్రా రాకతో తమ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందంటూ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తగా ఏడు సంస్థలకు భూ కేటాయింపులు

## మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

అమరావతిలో కొత్తగా 7 సంస్థలకు భూ కేటాయింపులు చేశామని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 11 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేశామని పేర్కొన్నారు. బ్యాంక్ ఉద్యోగుల నివాసాల కోసం భూ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. ఏపీ మంత్రి నారాయణ నేతృత్వంలో సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా భూ సమస్యల పరిశీలన, రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్తగా వచ్చే సంస్థలకు భూ కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడం తదితర అంశాలపై చర్చించారు. సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్‌కు రెండు ఎకరాలు కేటాయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు.

# ఆళ్లకు ఎసిబి కోర్టు నోటీసులు

విజయవాడ,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమాల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఏసీబీ కోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో నిందితులుగా.. అప్పటి ప్రతిపక్షనేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ తదితరులు ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసు మూసివేస్తున్నట్లు ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ విచారణలో భాగంగా.. కేసులో ఫిర్యాదుదారుగా ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఈ కేసులో ఆయనకి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని నోటీసుల్లో ఏసీబీ కోర్టు తెలిపింది.

# విశాఖలో చిన్నారిపై లైంగిక దాడి

## ఘటనపై ఆరా తీసిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్

విశాఖపట్నం,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

విశాఖపట్నంలో జరిగిన ఓ దారుణ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల వయసున్న పసికందుపై జరిగిన లైంగిక దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు నాగరిక సమాజానికి మచ్చ అని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే రాయపాటి శైలజ విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కేసు దర్యాప్తు పురోగతిని, నిందితుల వివరాలను రాయపాటి శైలజ అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆమె ఆరా తీశారు. చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కేసులో నిందితులకు చట్టప్రకారం అత్యంత కఠిన శిక్షపడేలా.. మహిళా కమిషన్ పక్షాన పర్యవేక్షిస్తామని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

# హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

## పదేపదే అబద్దాలు చెప్పడం జగన్‌కు అలవాటు - జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది

### మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు



తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు చైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.

# టీవీ సౌండ్ తగ్గించమన్న భర్త ను హత్య చేసిన భార్య

గుంటూరు,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

గుంటూరు జిల్లాలో గురువారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. టీవీ సౌండ్ తగ్గించమని అడిగిన భర్తను.. భార్య దారుణంగా హత్య చేసింది. గుంటూరు జిల్లాలోని మంగళగిరి టిడ్కో ఇళ్ల సముదాయంలో ఈ దారుణ ఘటన జరిగింది. టీవీ సౌండ్ తగ్గించమని భర్త మహమ్మద్.. భార్య క్రాంతిని కోరాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఘర్షణ తారస్థాయికి చేరడంతో మహమ్మద్‌ను క్రాంతి కత్తితో పొడిచి చంపేసింది. మహమ్మద్, క్రాంతి ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకోవడం గమనార్హం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రారంభోత్సవం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాల గ్రామంలో గురువారము మండల బిజెపి అధ్యక్షుడు కోడే రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి చేతుల మీదుగా నూతన శివాజీ విగ్రహానికి ప్రారంభోత్సవం తోపాటు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపనకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో దేవేందర్ యాదవ్ ఉప సర్పంచ్ భాజపా మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు పత్తి స్వామి, డా.సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి నరసయ్య గౌడ్, సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్లపై కీలక నిర్ణయం

## రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేషన్ కమిషన్

అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్లకు ఖరారుకు సంబంధించి.. డెడికేటెడ్ కమిషన్‌ను నియమిస్తూ.. సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ నిర్ధారించేందుకు బీసీ జనాభా లెక్క తేల్చాలని కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీ జనాభా లెక్కలను తేల్చేందుకు.. సంబంధిత సంస్థలు, ముఖ్యమైన వ్యక్తులు, ఇతర సంఘాల నుంచి వివరాలు సేకరించాలని ప్రభుత్వం పేర్కొంది. 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఏపీ సర్కార్ ఉత్తర్వుల్లో ఆదేశాలు జారీ చేసింది.

# ఉదయ్ కుమార్ రెడ్డిపై చర్య తీసుకోండి

## హత్యకేసు నిందితుడిని ఎలా కొనసాగిస్తారు

## యుసిఎల్ జీఎం సుమన్ సర్కార్‌కు సునీత లేఖ

అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్‌రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ జీఎం సుమన్ సర్కార్‌కు వివేకా కుమార్తె సునీత లేఖ రాశారు. బెయిల్‌పై ఉన్న ఉదయ్ కుమార్‌ను ఇప్పుడు మళ్లీ ఎలా విధుల్లోకి తీసుకుంటారని ప్రశ్నించారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్నప్పటికీ.. ఉదయ్ కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంలో స్థానిక యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆమె పేర్కొన్నారు. శాఖాపరమైన దర్యాప్తును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఉదయ్ కుమార్ రెడ్డి ప్రవర్తన, సీబీఐ అధికారిపై ఆయన చేసిన ఫిర్యాదుపై కూడా విచారణ జరగాలని విజ్ఞప్తి చేశారు. దయ్ కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయడంలో 11 నెలలు జాప్యం చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సునీత కోరారు. ఏప్రిల్ 2023 నుంచి చేసిన చెల్లింపులపై పూర్తి స్థాయి ఆడిట్ చేయాలన్నారు. ఉదయ్ కుమార్‌రెడ్డిపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను 15 రోజుల్లో తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. హత్య కేసులో నిందితుడిపై చర్యలు తీసుకోవడంలో స్థానిక యంత్రాంగం విఫలమవడంపై సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలో జాప్యం, పాలనాపరమైన లోపాలపై తాను అవసరం అయితే విజిలెన్స్, న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని లేఖలో సునీత హెచ్చరించారు. వైఎస్ సునీత గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'మా తండ్రి హత్య కేసులో ఏ6 అయిన గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డి సుమారు 500 రోజులు జైల్లో ఉన్నారు. అలాంటి వ్యక్తిపై యురేనియం కార్పొరేషన్ ఎందుకు చర్యలు చేపట్టలేదు. బెయిల్‌పై ఉన్న ఉదయ్ కుమార్‌ను ఇప్పుడు మళ్లీ ఎలా విధుల్లోకి తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఇలా ఎప్పుడూ జరగలేదు. 495 రోజులు జైల్లో ఉంటే యూసీఐఎల్ సంస్థలో ఎలాంటి సెలవు పెట్టాడు. ఎందుకు చర్యలు చేపట్టలేదు. ఈ విషయంపై సీఎం చంద్రబాబును కలిసి వివరిస్తాను' అని అన్నారు.

# హిందూపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## పలు కార్యక్రమాలు ప్రారంభించిన బాలయ్య

అనంతపురం,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. తొలుత లేపాక్షి మండలం మనేంపల్లిలో రూ. 2. 60 కోట్లతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డుకుబాలకృష్ణ భూమి పూజ చేశారు. స్వయంగా ప్రొక్లెయిన్ ఆపరేట్ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని పులమతి చెరువులో పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఇటీవల హంద్రీనీవా నీటితో నియోజకవర్గంలోని చెరువులను నింపిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు. సేవా కార్యక్రమాలతో, తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తీరిక లేకుండా గడుపుతున్నారు. అయితే తాజాగా హిందూపూర్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన బాలయ్య అక్కడ పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. జనంతో మమేకమై కాలనీల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఓ అభిమాని, మహిళా కార్యకర్త కోరిక మేరకు ఆమె నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ప్రారంభించారు. అనంతరం అక్కడే టీ తాగి అక్కడకు వచ్చిన వారితో సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది.

# తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

తిరుమలలో మళ్లీ పరిస్థితులు బాగానే ఉన్నాయని,చంద్రబాబు సీఎంగా ఉంటే తిరుమల) బాగుంటుందని నటుడు చరణ్‌రాజ్ పేర్కొన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావడం సంతోషకరమన్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో చరణ్‌రాజ్ శ్రీవారిని దర్శించుకున్నారు. డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణి, నిర్మాత లోహిత్, నటి రమ్య శ్రీ, తెలంగాణ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వేర్వేరుగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

- నాహయాంలో రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు
- రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పడు ప్రచారం
- వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు

అమరావతి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):

అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ. 3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ. 9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59 ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷‌‌–లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఆఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం..



కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు.. వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఏ పంటకు ధర లేకపోయినా ప్రభుత్వం చేసింది శూన్యం.. మా హయంలో 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి తెచ్చాం.. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాం..'అని మాజీ సీఎం జగన్ అన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 19 (నేషనలిస్ట్ వాయిస్ ):**

భారతదేశ చరిత్రలో మహావీరుడిగా చిరస్థాయిగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. 1630 ఫిబ్రవరి 19న జన్మించిన శివాజీ మహారాజ్, మరాఠా సామ్రాజ్య స్థాపకుడిగా భారత చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. స్వరాజ్య స్థాపన లక్ష్యంగా మొఘల్ పాలనకు సవాల్ విసిరి ధైర్యసాహసాలతో పోరాడారు. తల్లి జిజాబాయి ప్రభావంతో చిన్ననాటి నుంచే ధర్మనిరతితో, దేశభక్తితో పెరిగి సమర్థ నాయకుడిగా అవతరించారు. 1674లో రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరుపుకుని హిందూ స్వరాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టారు. 1680 ఏప్రిల్ 3న ఆయన పరమపదించారు. శివాజీ మహారాజ్ పరిపాలనలో న్యాయం, క్రమశిక్షణ, ప్రజా రక్షణకు ప్రధాన ప్రాధాన్యం ఇచ్చారు. సైనిక వ్యవస్థలో గెరిల్లా యుద్ధ విధానాలను అమలు చేసి శత్రువులకు చెక్ పెట్టారు. కోటల నిర్మాణం, సమర్థమైన పరిపాలనా విభాగాలు, ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి ప్రజల సంక్షేమాన్ని కాపాడారు. మహిళల గౌరవాన్ని కాపాడే విధానాలను కఠినంగా అమలు చేశారు. ఈ సందర్భంగా కట్కూరి సందీప్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. దేశ స్వాభిమానం, ధైర్యం, నిబద్ధత ప్రతి యువకుడు అలవరచుకోవాల్సిన లక్షణాలని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తికి ప్రతీకగా నిలిచిందని, ఆయన స్ఫూర్తి ప్రతి భారతీయుడిలో జాతీయ చైతన్యాన్ని నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






# నైజీరియా గనిలో విషయవాయువుల లీక్

## 37మందిని బలి తీసుకున్న ఘటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

నైజీరియాలోని ఓ గనిలో విషవాయువులు లీకయ్యాయి. ఆ విష వాయువులను పీల్చి 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఓ గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఎ÷-లాటూ రాష్ట్రంలోని ఓ గనిలో ఆకస్మికంగా లెడ్ ఆక్సైడ్, సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్‌లు లీక్ అయ్యాయి. ఈ వాయువులు మానవాళికి విషపూరితమైనవి. పైగా గనిలో వెంటిలేషన్ కూడా తక్కువగా ఉండడంతో వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈ విష వాయువులను పీల్చి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అధికారులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైజీరియా సర్కారు ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించింది. గనిలో విష వాయువులు లీకవుతాయనే విషయంలో అవగాహన లేకపోవడంతోనే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అక్కడి మంత్రి చెప్పారు. ప్రమాదానికి కారణమైన గని సక్రమమైనదా, అక్రమమైనదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

# గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

## స్పెషల్ అవార్డ్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. గద్దర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, కళలను ప్రతిబింబించే చిత్రాలకు ఈ అవార్డులలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో ఈ నూతన అవార్డులను ప్రతి ఏడాదీ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 2024 – 25 సంవత్సరంలో విడుదలైన సినిమాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

# గత ప్రభుత్వాలను తలదన్నేలా అభివృద్ధి చేపట్టాలి

- మేయర్ ను కార్పోరేటర్లకు ఘన సన్మానం
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**


గత ప్రభుత్వాల తలాదన్నేలా కరీంనగర్ నగరపాలక సంస్థను అభివృద్ధి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. గురువారం నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను , 46వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ ను , 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం.లక్ష్మి ప్రకాష్ ను వారిని శాలువా, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో నిధులు మరలించారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో నగరపాలక సంస్థ అభివృద్ధి దిశగా కొనసాగించాలని , బీసీ సంక్షేమ సంఘం భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరాము అని అన్నారు. అన్ని డివిజన్ లో గెలుపొందిన కార్పొరేటర్లు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో పాటు తీసి సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..



# మరాఠాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో సోమవంశి ఆర్య క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, క్షత్రియ సమాజం నాయకులు సంజీవ్ కాంబ్లీ, నాయకులు వెంకటేష్, ప్రమోద్, మల్లేష్, రాము, రాజు, వినోద్, సమాజం సభ్యులు పాల్గొన్నారు.





# బాలిక అదృశ్యంలో ఘోరం

## అత్యాచారానికి గురైన బాలిక

## గంజాయి సేవించి ముగ్గురు గ్యాంగ్ రేప్

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో అదృశ్యమైన మైనర్ బాలిక కేసు సంచలన మలుపు తిరిగింది. మూడు రోజుల క్రితం పుప్పాలగూడా పాషా కాలనీలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తమ కూతురు కనిపించడం లేదంటూ వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో బాలిక అదృశ్యం వెనుక దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. సోహెల్ అనే యువకుడు బాలికను నమ్మించి తనతో పాటు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని రాంపూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, తన స్నేహితులు అర్బాజ్, ఇమ్రాన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితులు గంజాయి సేవించిన అనంతరం బాలికపై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలికను మోసం చేసి తీసుకెళ్లి, పథకం ప్రకారం ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# రాయన్న పేటకు రహదారి మోక్షం కల్పించాలి

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన ఆదివాసీలు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 19, పినపాక ప్రతినిధి...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల పరిధి మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్నపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ..ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం ఆదివాసీలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి. నాసర్ పాషా మాట్లాడుతూ... రాయన్నపేట ఆదివాసి గ్రామానికి సంబంధించి మణుగూరు రైల్వే స్టేషన్ నుండి కాలిబాట ఉందని వాహనాల రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతోందని వర్షాకాలంలో వీరి కష్టాలు చెప్పవి కాదన్నారు.. కాలి నడక కూడా ఇబ్బంది అవుతొందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో రహదారి నిర్మాణానికి ఐటీడీఏ భద్రాచలం వారు ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని, నిధులు మంజూరు చేసి సంవత్సరం అవుతుందని..కానీ రహదారి నిర్మాణ పనులు మాత్రం ప్రారంభం కాలేదని మరలా ఎమ్మెల్యే, భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ తో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు.. అదేవిధంగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం త్రాగునీటి వసతి కల్పించాలని కూడా రానున్న వేసవి నేపథ్యంలో ఇతర ఆదివాసి గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అలాగే రహదారి విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏనిక బాలకృష్ణ, రాయన్నపేట గ్రామ పెద్దలు గుండి భీమా, కుంజా రమేష్,కుంజా కుమార్, పవన్, కిషోర్, దేవేందర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు మేయర్ కొలగని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని , బాల బాలికలకు , గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు , టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారం తో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లు ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్



సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

## రికార్డులు, లావాదేవీలపై అధికారుల తనిఖీలు

**మేడ్చల్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహా సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ఎ÷-లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ÷ూఈం÷ూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఉ?5 అనధికార భవనాలకు ఉ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు, ÷ల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

## ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం

## పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే

## చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(నేషనలిస్ట్ వాయిస్):**

దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

## ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు

**రాయపూర్,ఫిబ్రవరి 19(నేషనలిస్ట్ వాయిస్):**

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# కడియం శ్రీహరీ.. నోరు అదుపులో పెట్టుకో

## కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**



స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు. కడియం లాగ కేసీఆర్ ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని తాకట్టు బెట్టుకొని, పదవుల కోసం పాకులాడి, బేరసారాలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, 13 సంవత్సరాలు నిరంతరం పోరాడాడని ఇదే కడియం శ్రీహరి అనలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరోజు ఏ మొహం పెట్టుకొని ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడు ఆయనకే తెలియాలన్నారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చిన నీ లాంటి వారు కేసీఆర్‌ను అనే అర్హతల లేదని విమర్శించారు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

# రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

# జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

## - జాతిపిత అని చెప్పకోవడానికి సిగ్గుండాలి - ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..

## - ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు - కెసిఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి

**జనగామ,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు.నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల



ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

## పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు

## క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం

## వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. అప్పడ చూపిస్తాం

## మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయ భ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారీటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను



వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.

# దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి

## 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తే ఉత్తర్వులు

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజనీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు..

# జోగిపేట బస్టాండ్‌లో భారీ చోరీ

## బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో బంగారం చోరీ- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**సంగారెడ్డి,ఫిబ్రవరి19(నేషనలిస్ట్ వాయిస్):**

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్‌లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది. క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్‌కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బంగారం పోయిందని గుర్తించిన బాధితురాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా విలువైన వస్తువులు తీసుకెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితుడిని త్వరగా గుర్తించి బంగారాన్ని స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నేషనలిస్ట్ వాయిస్ గాయత్రి నగర్, రాఘవేంద్ర కాలనీ, అయోధ్య నగర్, న్యూ ఎల్‌బీ నగర్, శ్రీరామ్ నగర్, సూరారం కాలనీ తదితర ప్రాంతాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్ మరియు పులి బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వాభిమానము, ధర్మ పరిరక్షణకు ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం. ఈ రోజున మనమందరం శివాజీ మహారాజ్ ఆదర్శాలను అనుసరించి, మన సంస్కృతి, సంప్రదాయాలు, ధర్మాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా నిలవాలి" అని అన్నారు. అదేవిధంగా, "హిందువుల ఐక్యతే మన బలం. విభేదాలను పక్కన పెట్టి, హిందూ సమాజం అంతా ఒక్కటిగా ముందుకు సాగినప్పుడే దేశం బలపడుతుంది. ప్రతి హిందూ బంధువు సమాజ హితానికి, దేశాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ భావనలు మరింత బలపడాలని, శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి ఇంటికి చేరాలని వారు ఆకాంక్షించారు.





## ధైర్యం, దేశభక్తి, పరిపాలనా దక్షతకి ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్

: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నేషనలిస్ట్ వాయిస్

ఈరోజు 132 – జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శివాజీ సర్కిల్ వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ 396 జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూజమలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ధైర్యం, దేశభక్తి, పరిపాలనా దక్షతకి ప్రతీక చత్రపతి శివాజీ అని, దేశరక్షణ, దేశభక్తికి ఛత్రపతి శివాజీ చూపిన మార్గాన్ని నేటి యువత ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతిరావు, ఉపాధ్యక్షులు సతీష్, సభ్యుల కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్, ఉపేంద్ర, కృష్ణారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.





## పలు ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ మరియు మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి ఈరోజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...





## గాంధీనగర్ డివిజన్ లో ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు..

హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 19

మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ గారు. డివిజన్ లోని ౹ా౼౽, జవహర్ నగర్ లో బండారి భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్, చిక్కడపల్లి లోని బాపూజీ యూత్ అసోసియేషన్, దోమలగూడ లోని బండా నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు పాల్గొని, శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి హిందూ బంధువులందరికీ శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేడుకల నిర్వాహకులు రేవంత్, క్రాంతి, సాయితేజ, చింటు, కె.సురేష్, కుమార్ గౌడ్, జై శ్రీ రామ్ నవీన్, మరియు బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, జర్ రాజు, దామోదర్, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ రావు, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, తదితరులు పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నేషనలిస్ట్ వాయిస్

చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కొంపల్లి(పోచమ్మ గడ్డ) లో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లిమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘలులను ఎదిరించి, పశ్చిమ భారతదేశంలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు మరియు మరాఠా సామ్రాజ్య నిర్మాతఅని, శివనేరి కోటలో జన్మించిన ఆయన గెరిల్లా యుద్ధతంత్రం, నావికాదళం, మరియు ధైర్యసాహసాలు నేటికీ ఆదర్శనీయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, భరత్, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు యశ్వంత్ కులకర్ణి, శివ, పూర్ణచందర్, బాలాజీ ప్రకాష్ మరియు భారీ సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.





## శంభీపూర్ లో ఘనంగా శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలు

నేషనలిస్ట్ వాయిస్:దుండిగల్

శంభీపూర్ గ్రామంలో క్యాసరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద 396 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూవాదులు శివాజీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జయంతి సందర్భంగా 300 మందికి అన్నదానం నిర్వహించారు. అనంతరం క్యాసరం శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ టైగర్ శ్రీ ఛత్రపతి శివాజీ జీవితం దేశ భక్తి భవిష్యత్ తరాలకి ఎంతో అదర్శంని ప్రతి సంవత్సరం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ జయంతి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.





## ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు

నేషనలిస్ట్ వాయిస్ /ఖమ్మం

ఖమ్మం కేంద్రంలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా మరియు సంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి అయినవి వివిధ విభాగాలలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు రాష్ట్రస్థాయిలో ప్రకటించడం జరిగింది. బాబు నాయక్ జనరల్ సెక్రెటరీ వి. రాంబాబు గారు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.ఎం.సి. ఖమ్మం శ్రీనివాస చారి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఖమ్మం ఆపరేషన్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్ జగన్నాథం ఏ.ఇ. మరియు డి.ఈలు వి.కృష్ణారావు నాగరత్నం సి.హెచ్. రామకృష్ణ భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన సభ ప్రసంగించారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది ఈ బహుమతులు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతిలో సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన పురుషులు, మహిళా క్రీడాకారులకు వివిధ విభాగంలో సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది దీనికి న్యాయ నిర్ణేతలుగా అద్దేపల్లి వెంకట శివరామకృష్ణ శాస్త్రి, సురభి కొండలరావు సింధూరి కంబాల శ్రీనివాసరావు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ సెక్రెటరీ పి.వి. అప్పారావు, ఇండోర్ సెక్రెటరీ అశోక్ కోశాధికారి, సాంస్కృతిక సెక్రటరీ డి. సాంబశివరావు, మహిళా ప్రతినిధి జి.కవిత, సురేష్, సురేందర్ రెడ్డి, ఓవరాల్ టోర్నమెంట్ ఇంచార్జ్ గుడిమెట్ల మధు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం

## లౌకిక వాదానికి పెద్దపీట వేశారు

## ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు శివాజీ మహారాజ్ 396 వ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి శంకర్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి రాజి రెడ్డి శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# టీబీ విముక్తి ప్రతిపాదిత గ్రామంగా జలాల్ పూర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

క్షయ విముక్తి ప్రతిపాదిత గ్రామంగా ఎంపికైన బాల్కొండ మండలం జలాల్ పూర్ లో గురువారం టీబి వైద్యాధికారి అవంతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, రక్తనమునాలు సేకరించిన బాధితుల ఇంటింటికి వెళ్లి, వివరాలు సేకరించారు. గ్రామాన్ని సర్వే చేసి, క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో క్షయ వ్యాధి నివారణ పై అవగాహనా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పి.యం.డి.టి. టిబి కో ఆర్డినేటర్ రవి గౌడ్, గ్రామ కార్యదర్శి దేవేందర్, హెల్త్ సూపెర్వైసోర్ హరి, మేరమ్మ, సంతోష్, ఏఎన్ఎం సరోజ, ఆశ వర్కర్ రజని పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంపై

# మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరును రూపుమాపాలనే దురుద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని మార్చిందని, కేంద్ర ప్రభుత్వం జి రామ్ జి పేరిట 125 రోజుల పని కల్పిస్తామని చెప్తూనే అందులో 50 రోజుల పని వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వేయడం జరుగుతుందని గురువారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కట్పల్లి నగేష్ రెడ్డి పేర్కొన్నారు. డిచ్పల్లి మండలం ముల్లంగి గ్రామంలో గురువారం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. కొత్త జీ రామ్ జీ పథకం ద్వారా కార్పొరేట్ వ్యవస్థల పనిచేయాల్సి వస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధం శ్రీను, మాజీ ఎంపీపీ నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ గంగారెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, మాజీ సర్పంచ్ మధుసూదన్, డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా ఈ నెల 21న పటాన్చెరు పట్టణంలో భారీ స్థాయిలో అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు నియోజకవర్గ పరిధిలోని అన్ని తాండాల నుండి ప్రజలు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో ఎమ్మార్వోలు హరిబాబు సరస్వతి వెంకటేష్ అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు తిరుపతి వెంకటరామయ్య దశరథ్ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ ప్రధాన ఉపాధ్యాయులు పిపి రాథోడ్ సిడిపిఓ జయరాం నాయక్ మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్ నాయక్ దశరథ్ రెడ్డి బంజారాల సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ



బాల్కొండ పట్టణ కేంద్రంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో భాగంగా రాష్ట్ర కో ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, శివాజీ విగ్రహానికి పూలమాల సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, యూత్ అధ్యక్షులు తౌట్ అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులు వివేక్ విక్కీ, జనరల్ సెక్రెటరీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు పిట్ల దయాకర్, నవీన్ కుమార్, నాయకులు యూనిస్, కుందారం శ్రీనివాస్, బండి మల్లేష్, యాదవ్, చిట్టి చాట్ల నరేష్ కపిల్ గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహానికి ప్రారంభోత్సవం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ పట్టణ కేంద్రంలో గురువారం రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మేక నాగేష్ నిర్మించిన ఇందిరమ్మ గృహానికి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, యూత్ అధ్యక్షులు అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులు విక్కీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, కిషన్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావిద్, యూత్ జనరల్ సెక్రెటరీ తేజ, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు పిట్ల దయాకర్, నవీన్ కుమార్, నాయకులు కుందర శ్రీనివాస్, అశోక్, పిప్పెర అశోక్, చిట్టి, బండి మల్లేష్ యాదవ్, నానం నరేష్, కపిల్, గంగాధర్, మేక సతీష్, నాయకులు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము బంధనకల్ గ్రామంలో గురువారము సర్పంచ్ చిగురు నరేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, నివాళులు అర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం. గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిఫెర్టిలైజర్ యాప్లి ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి.. రిజిస్టర్లు పరిశీలించారు.యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు, ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు. అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లిఫెర్టిలైజర్ యాప్లి రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్



విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో ఈ నెల 1 నుంచి గురువారం వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. 79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో నిజామాబాద్ జిల్లా "భవిత" విద్యార్థుల ప్రతిభ



## చిన్నారులను అభినందించిన కలెక్టర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 19 :

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. గురువారం వారు కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి, రాష్ట్ర స్థాయి పోటీలలో సాధించిన మెడల్స్, బహుమతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను పేరుపేరున అభినందిస్తూ, వారితో ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. భవిత కేంద్రాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఐ.ఆర్.పీలు, ఇతర అధికారులను కూడా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ విద్యార్థులకు సమానంగా భవిత కేంద్రాలలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించబడతాయని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డీఈఓ అశోక్ తదితరులు ఉన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

బారీగా హాజరైన రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ధర్నాతో రోడ్డుపై భారీగా నిలిచిపోయిన వాహనాలు

ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పెద్ద అడిశర్లపల్లి ఫిబ్రవరి19 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ యూరియా బుకింగ్ విధానం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, బుకింగ్ చేసినా యూరియా అందకపోవడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు మరియు అధికారుల నిర్లక్ష్యంపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడిపేట గెట్ వద్ద నిర్వహించిన మహా రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉందని రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో లో చలనం లేదని కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు వస్తున్నాయనికాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారుకేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది, ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైందని ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియా ని బుక్ చేసుకోగలుగుతారు అని ప్రశ్నించారు.యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలి యూరియా యాప్ వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వినియోగించుకోలేక పోతున్నారని ,యాప్ లో బుక్ చేసుకుందామంటే కళ్ళు మూసి తెరిచేలోపు యూరియా అయిపోయినట్టు చూపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం రైతులపై ప్రేముంటే యురియా యాప్ ని బ్యాన్ చేసి సకాలంలో పాత పద్ధతిన యూరియా అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెలుగురి వల్లప్ రెడ్డి, బీ ఆర్ఎస్ పార్టీ సర్పంచులు, రాయనబోయిన శ్రీను, కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆడెపు నగేష్, గొంగడాల వెంకటయ్య,రమావత్ కీరు, కిషన్,అర్వపల్లి నరసింహ, దీపావత్






నరేందర్, మాదా సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్, తోటకూరి పరమేష్, కటికనేని మాధవరావు గోలిగిరి, కర్నాటి రవికుమార్,వంగాల కృష్ణారెడ్డి,రమావత్ లోకేష్, అచ్యుత్ కుమార్,శ్రీను, వెంకటయ్య,గోవర్ధన్, పెద్దలు, మార్కు,బిఆర్ఎస్ గ్రామశాఖ,అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**దేవరుప్పుల ఫిబ్రవరి19నేషనలిస్ట్ వాయిస్**

దేవరుప్పుల: మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా దేవరుప్పులమండలం,సీతారాంపురం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి శోభాయాత్ర నిర్వహించి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్న ఆరె కులస్తులు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం అధ్యక్షుడు గరిడ భాస్కర్, యూత్ అధ్యక్షుడు వరికెల రతన్, పెద్ద అంజయ్య, మహిళలు,యువకులు పాల్గొన్నారు.



# బయ్యారంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 19.**

బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు నలమాస మమత నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం గృహప్రవేశం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు.ఇల్లు ఒక కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు.ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ నాగరాజు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య,పగడాల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి, నాశబోయిన గణేష్,సుమన్, సాయి,తదితరులు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

## ఆరే కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు

**జమ్మికుంట: ఫిబ్రవరి 19, నేషనలిస్ట్ వాయిస్**

హిందూ సామ్రాజ్య స్థాపకుడు ప్రతి స్త్రీని తన తల్లిగా భావించి మాతృ మూర్తి పట్ల గల అభిమానాన్ని సమాజానికి తెలియజేసిన మహాపురుషుడు శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి టెంకాయ కొట్టి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ 390 పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహాయోధుడు అని శౌర్యం పరాక్రమం ధర్మ పాలనకు చత్రపతి శివాజీ మహారాజ్ గారు చిహ్నం అన్నారు. జిల్లా అధ్యక్షులు రామారావు వచ్చినటువంటి ప్రముఖులకు శాలువాతో సన్మానం చేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు ఇంగిలే ప్రభాకర్ రావు బాబురావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు దాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పర స్త్రీల పట్ల శివాజీ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు అనంతరం ర్యాలీగా వచ్చిన పసునూటి శివ ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్ కొలకాని రాజకుమారి- రాజు కొలుగూరి సురేష్ కుడితాది తిరుపతి ప్రముఖులు అందరూ చత్రపతి యొక్క యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు అందరం కలిసి కట్టుగా ఉండి ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరారు మొట్టమొదటిసారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్, సలీం శ్రీకాంత్,తిరుపతి,వెంకటేష్ వినయ్, రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు యువత







పెద్ద సంఖ్యలో,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10వ కౌన్సిలర్ గా బోరెల్లి మహేష్ ని సన్మానం జొన్నలబొగుడ గ్రామసర్పంచ్ ఆది ధర్మేందర్

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మునిసిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు నమ్మి కొల్లాపూర్ 10వ కౌన్సిలర్ గా బోరెల్లి మహేష్ ని 51 మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారు గెలుపు మహోత్సవంలో జొన్నల బొగుడ సర్పంచ్ ఆది ధర్మేందర్ బోరెల్లి మహేష్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకుని ముందుండాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెండవ వార్డు నెంబర్ పుట్టపాగామహేష్ మరియు గ్రామ నాయకులు సిద్దయ్య హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# దివంగత సంగం సత్తయ్య గారి జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం

## - తృతీయ బహుమతి స్పాన్సర్ బొడ్డు. శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, 19 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, నందివనపర్తి లో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. దివంగత సంగం సత్తయ్య స్మారకార్థం నిర్వహించిన ఈ క్రీడా సంబరాల్లో పలు జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి. ఈ టోర్నమెంట్‌లో తృతీయ బహుమతిని (మూడవ బహుమతి) జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు బొడ్డు. శ్రీనివాస్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి జ్యోతి యూత్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని క్రమశిక్షణను పెంచుతాయని పేర్కొన్నారు. సెమీస్‌లో ఓడినా, పట్టుదలతో పోరాడి తృతీయ బహుమతి గెలుచుకున్న జట్టు క్రీడా స్ఫూర్తిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతి శిశు మందిర్ లో శివాజీ జయంతి ఘనముగా వేడుకలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 19, నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం గురువారం రోజున చత్రపతి శివాజీ జయంతి మరియు మాధవ సదాశివ్ గోల్వాల్కర్ ( గురూజీ ) జయంతి సందర్భంగా పాఠశాలలో చిన్నారి లక్ష్మీ విహాన్ చత్రపతి శివాజీ వేషధారణ వేయడం జరిగింది. విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడికందుల సుదర్శన్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ మరియు స్థాపనలో చత్రపతి శివాజీ ఎంతగానో కృషి చేశారని తెలిపినారు. శివాజీ తల్లి జిజియా బాయి శివాజీని ఒక శక్తిగా తీర్చిదిద్దుటలో ప్రముఖ పాత్రను పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.






# అన్నపూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 19.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు కళ్యాణ్ కాలేయ సంబంధిత వ్యాధితో గత నెల 26 మృతిచెందారు.గురువారం కొత్తపేట గ్రామపంచాయతీలో అన్నపూర్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు.ఎమ్మెల్యే రాకతో అన్నపూర్ణ కన్నీటిపర్యంతం అయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని తన ప్రగడసానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్యా ప్రవీణ్ నాయక్,సపవత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జింబాబ్వే ఏకంగా టాప్‌లోకి..

టీ20 ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శనతో జింబాబ్వే జట్టు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా టీ20 ప్రపంచకప్ 2026లో ఆ జట్టు వరుస విజయాలతో బలమైన పోటీదారుగా ఎదుగుతోంది. గ్రూప్ దశలో అంచనాలను తారుమారు చేస్తూ ముందుకు దూసుకెళ్తున్న జింబాబ్వే తాజాగా మరో కీలక విజయాన్ని ఖాతాలో వేసుకుంది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో శ్రీలంక క్రికెట్ జట్టును జింబాబ్వే 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన జింబాబ్వే క్రికెట్ జట్టు చక్కటి బ్యాటింగ్‌తో చివరి ఓవర్ వరకు పోరాడి విజయాన్ని అందుకుంది. ఈ విజయానికి ప్రధాన కారణం జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అద్భుత ఇన్నింగ్స్. అతడి దూకుడైన 45 పరుగులతో జట్టుకు బలమైన ఆధారం ఇచ్చారు. అలాగే బ్రియన్ బెన్నెట్ అజేయంగా 63 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ ఇద్దరి భాగస్వామ్యం మ్యాచ్ మలుపుతిప్పింది. ఈ గెలుపుతో జింబాబ్వే గ్రూప్-బిలో అగ్రస్థానంలో నిలిచి సూపర్-8 దశకు చేరుకునే అవకాశాలను మరింత బలపరుచుకుంది. ఇదే సమయంలో ముందుగా మాజీ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టుపై సంచలన విజయం సాధించడం జింబాబ్వే ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆ మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో గెలిచి ప్రపంచ క్రికెట్‌కు షాక్ ఇచ్చింది. ప్రస్తుతం జింబాబ్వే దృష్టి తదుపరి మ్యాచ్‌పై నిలిచింది. ఐర్లాండ్ జాతీయ క్రికెట్ జట్టుపై విజయం సాధిస్తే సూపర్-8 దశలో స్థానం ఖాయం అవుతుంది. అదే సమయంలో ఆస్ట్రేలియా టోర్నమెంట్‌కు వీడ్కోలు పలకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మ్యాచ్‌కు ముందు మాట్లాడిన రజా, తదుపరి మ్యాచ్‌లో గెలుపు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గత విజయాలన్నీ మరిచిపోయి, కొత్త మ్యాచ్‌ను కొత్తగా ప్రారంభించాల్సిందేనని చెప్పారు.అంచనాలను మించిన ప్రదర్శనతో జింబాబ్వే ఈ టోర్నమెంట్‌లో డార్క్ హార్స్‌గా మారింది. ఇదే జోరు కొనసాగిస్తే సెమీఫైనల్ అవకాశాలు కూడా దూరంలో లేవని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జెర్సీ మార్చినా తలరాత మారలేదు!



అభిషేక్ శర్మ మూడు మ్యాచ్‌లు ఆడినప్పటికీ ప్రపంచ కప్2026లో తన ఖాతా తెరవలేదు. అమెరికా తో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్ తర్వాత, అనారోగ్యం కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. ప్రపంచ నంబర్ 1 బ్యాట్స్‌మన్ అభిషేక్ ఇప్పుడు వరుసగా మూడుసార్లు డకౌట్‌గా అవుట్ అయి అవసరం లేని రికార్డు సృష్టించాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు జాతీయ గీతం కోసం అభిషేక్ శర్మ జట్టుతో చేరినప్పుడు, అతను అర్ష్‌దీప్ సింగ్ జెర్సీని ధరించాడు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది, ఆపై అతను మహమ్మద్ సిరాజ్ పేరు ఉన్న జెర్సీని ధరించాడు. గత రెండు మ్యాచ్‌లలో సున్నాకి ఔటైన తర్వాత అభిషేక్ ఇలా చేస్తున్నాడా అని అభిమానులు ఆశ్చర్యపోయారు. అయితే, ఈ జెర్సీ మార్పు కూడా పని చేయలేదు. అభిషేక్ వరుసగా మూడోసారి డకౌట్ అయ్యాడు. నెదర్లాండ్స్ స్పిన్నర్ ఆర్యన్ దత్ వేసిన తొలి ఓవర్లోనే అభిషేక్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అభిషేక్ పెద్ద షాట్ కొట్టాలనుకున్నాడు, కానీ బంతిని జడ్జ్ చేయడంలో విఫలమయ్యాడు.ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక డకౌట్‌లు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇప్పుడు అతను ఆశిష్ నెహ్రాతో సమానమైన రికార్డు కలిగి ఉన్నాడు. మొత్తం ఈ జాబితాలో పాకిస్తాన్‌కు చెందిన షాహిద్ అఫ్రిది, శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ అగ్రస్థానంలో ఉన్నారు, వీరిద్దరూ ఐదుసార్లు డకౌట్‌గా ఔటయ్యారు. భారత జట్టు నాలుగు గ్రూప్ దశ మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సూపర్ 8కి అర్హత సాధించింది. సూపర్ 8లో అభిషేక్ తన పాత ఫామ్‌లోకి తిరిగి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్ తదుపరి మ్యాచ్ ఫిబ్రవరి 22న దక్షిణాఫ్రికాతో జరుగుతుంది. నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు స్పోర్ట్స్ టుడేలో మాట్లాడుతూ, భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ అభిషేక్‌కు కొన్ని సూచనలు చేశారు. అభిషేక్ మొదట సింగిల్స్ స్కోర్ చేయడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆ తర్వాత, తనదైన శైలిలో బ్యాటింగ్ చేయగలదని అన్నారు. వరుస డకౌట్‌ల తర్వాత శర్మ సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోలింగ్ నడుస్తోంది. అభిషేక్ వరుసగా విఫలమవడంతో, సోషల్ మీడియా మీమ్స్ తో నిండిపోయింది. మూడు మ్యాచ్ ల్లో అభిషేక్ శర్మ డక్ అవుట్ అయిన వీడియో చూసిన తర్వాత, ఒక యూజర్ "అతను జీరో శర్మ!" అని కామెంట్ చేశాడు. మరొక యూజర్, "ఇన్ని సున్నాలు ఉన్నప్పటికీ అతను ఇంకా జట్టులో ఎందుకు ఉన్నాడు?" అని ప్రశ్నించారు. మరొక యూజర్, "అతన్ని బయటకు పంపండి, అతను కేవలం పేపర్ క్రాకర్!" అని అన్నారు. మరొక యూజర్, "సోదరా, అభిషేక్ పై ఎవరైనా భూతవైద్యం చేశారా?" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "అతను మంచివాడైతే, అతను మరింత పైకి ఎదుగుతాడు, లేకపోతే, అతను జీరో అవుతాడు. అతను చిన్న మ్యాచ్ ఆటగాడు" అని వ్యాఖ్యానించారు. చాలా మంది అభిమానులు కూడా అభిషేక్ శర్మకు మద్దతుగా నిలిచారు. ఒక యూజర్, "అభిషేక్ శర్మ తిరిగి ఆడతాడు, నమ్మకం ఉంచు" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "కొన్నిసార్లు ఫామ్ లేకుండా ఉంటుంది, అదృష్టం మీకు అనుకూలంగా ఉండదు; మీ ప్రతిభను నమ్మండి, అతను కచ్చితంగా తిరిగి ఆడతాడు" అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "అభిషేక్ ను ట్రోల్ చేయవద్దు, అతను త్వరలో తిరిగి విజృంభిస్తాడు " అని వ్యాఖ్యానించారు. మరొక యూజర్, "అభిషేక్ ను ట్రోల్ చేయవద్దు, అతను త్వరలో ఫామ్‌లోకి వస్తాడు " అని వ్యాఖ్యానించారు. చివరగా, మరొక వినియోగదారుడు, "అభిషేక్ శర్మను ఇప్పుడు ట్రోల్ చేయకూడదని నేను అనుకుంటున్నాను. అతనికి కొంత సమయం ఇవ్వండి, అందరికీ సమాధానాలు లభిస్తాయి" అని వ్యాఖ్యానించారు.





# ఇటలీపై వెస్టిండీస్ విజయం

# వరుసగా నాలుగో విజయం నమోదు

టీ20 వరల్డ్?కప్?లో వెస్టిండీస్ మరో విజయం ఖాతాలో వేసుకుంది. గ్రూప్ స్టేజ్?లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్?లో విండీస్ 42 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో వెస్టిండీస్ అజేయంగా గ్రూప్ స్టేజ్?ను ముగించింది. బౌలింగ్?లో ఫర్వాలేదనిపించిన ఇటలీ, బ్యాటింగ్?లో తేలిపోవడంతో మూడో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. 166 పరుగుల ఛేదనలో ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 4, మ్యాథ్యూ ఫోర్డ్ 3, గుడకేష్ మోటి 2, అకీల్ హెుసెన్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. షాయ్ హోప్ (75 పరుగులు, 46 బంతుల్లో; 6ఇ4, 4ఇ6) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో రూథర్?ఫోర్డ్ (24 పరుగులు, 15 బంతుల్లో), మ్యాథ్యూ ఫోర్డ్ (16 పరుగులు, 8 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. ఇటలీ బౌలర్లలో కలుగమానే, బెన్ మనెంటి చెరో 2, అలీ హసన్, థామస్ డ్రాకా చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, సూపర్ హాఫ్ సెంచరీతో అదరగొట్టిన షాయ్ హోప్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ మ్యాచ్?లో విండీస్ క్రికెటర్ షమర్ జోసెఫ్ అరుదైన ఘనత సాధించాడు. బౌలింగ్?లో నాలుగు వికెట్లు దక్కించుకోవడమే కాకుండా నాలుగు క్యాచ్?లు పట్టాడు. బౌలింగ్?లో మనెంటి, గ్రాంట్, థామస్, అలీ హసన్? వికెట్లు కూల్చాడు. ఇక ఫీల్డింగ్?లో ఆంథనీ మోస్కా, సయ్యద్ నఖ్వీ, జేజే స్మట్స్, గియన్ ఇచ్చిన క్యాచ్?లు పట్టాడు. టీ20 వరల్డ్?కప్? హిస్టరీలో సింగిల్ మ్యాచ్?లో నాలుగు వికెట్లు పడగొట్టి, నాలుగు క్యాచ్?లు పట్టిన తొలి క్రికెటర్?గా రికార్డు నెలకొల్పాడు. ఇలా పొట్టి కప్పు చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు.తాజా విజయంతో గ్రూప్ సీలో వెస్టిండీస్ టాప్?లో నిలిచింది. గ్రూప్ దశలో నాలుగింట నాలుగు విజయాలతో అగ్రస్థానంలో ఉంది. ఇక ఇప్పటికే సూపర్ 8కు అర్హత సాధించిన వెస్టిండీస్ తదుపరి మ్యాచ్? ఫిబ్రవరి 23న జింబాబ్వేతో ఆడనుంది.వెస్టిండీస్ తుది జట్టు- బ్రాండన్ కింగ్, షాయ్ హోప్ (కెప్టెన్, వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్?మయర్, రోస్టన్ చేజ్, షర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రోవ్‌మాన్ పావెల్, జేసన్ హోల్డర్, మాథ్యూ ఫోర్డ్, అకేల్ హోసేన్, గుడాకేష్ మోతీ, షమర్ జోసెఫ్ఇటలీ తుది జట్టు- జస్టిన్ మోస్కా, ఆంథోనీ మోస్కా, సయ్యద్ నఖ్వీ, జెజె స్మట్స్, హ్యారీ మనెంటి (కెప్టెన్), సరే మనెంటి, గ్రాంట్ స్టీవర్ట్, జియాన్ మీడే (వికెట్ కీపర్), క్రిషన్ కలుగమగే, థామస్ డ్రాకా, అలీ హసన్



# చరిత్ర సృష్టించిన హర్మన్ ప్రీత్ కౌర్..!

టీమిండియా ఉమెన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. గురువారం కాన్‌బెర్రా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా.. హర్మన్ ప్రీత్ ఈ ఘనత అందుకుంది. ఈ క్రమంలో ఆమె న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేసింది. బేట్స్ ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ తరుపున 355 మ్యాచ్‌లు ఆడింది. ఇక హర్మన్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్ భారత మహిళా కెప్టెన్‌కు 356వ అంతర్జాతీయ మ్యాచ్.2009 మార్చి 7న పాకిస్తాతో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేసింది హర్మన్‌ప్రీత్‌కౌర్.ఆమెఇప్పటి వరకు భారత్ తరుపున 6టెస్టులు,161వన్డేలు,189టీ20మ్యాచ్‌లుఆడింది. టెస్టుల్లో 200పరుగులు,వన్డేల్లో4409పరుగులు,టీ20ల్లో3784పరుగులు చేసింది. అంతేకాకుండాటెస్టుల్లో12వికెట్లు,వన్డేల్లో31వికెట్లు,టీ20ల్లో32 వికెట్లు తీసింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు వీళ్లే..

1. హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) -- 356 మ్యాచ్‌లు2. సుజీ బేట్స్ (న్యూజిలాండ్) -- 355 మ్యాచ్‌లు3. ఎల్లీస్ పెర్రీ (ఆస్ట్రేలియా) -- 349 మ్యాచ్‌లు4. మిథాలీ రాజ్ (భారత్) -- 333 మ్యాచ్‌లు5.




# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్

టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.



# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్'. 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.







## అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు

తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న 80 అత్యాచార కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.

# కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ

మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656